## 351 వ అధ్యాయం

# ٣٥١ - بَابُ النَّهْيِ عَنِ التَّغَوُّطِ فِي طَرِيقِ النَّاسِ وَظِلِّهِمْ وَمَوَارِدِ الْمَاءِ وَنَحْوِهَا

# ప్రజలు నడిచే దారుల్లో, నీడ ఉండే చోట, నీళ్ళు తీసుకుపోయే చోట్లలో, ఇతర ప్రాంతాలలో మలమూత్ర విసర్జన చేయరాదు

قَالَ اللهُ تَعَالَى: ﴿ وَالَّذِينَ يُؤْذُونَ الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ بِغَيْرِ مَا اكْتَسَبُوا فَقَدِ احْتَمَلُوا بُهْتَانًا وَإِثْمًا مُبِينًا ﴾ [الأحزاب: ٥٨].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:
"ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు మనస్తాపం కలిగించేవారు, ఒక పెద్ద అభాండభారాన్ని, ఒక స్పష్టమైన పాప భారాన్ని, తమ తలపై మోపుకున్నట్లే."
(అహ్‌జాబ్:58)

### ముఖ్యాంశాలు

పైన పేర్కొనబడిన చోట్ల మలమూత్ర విసర్జన చేస్తే ఎవరికైనా బాధకలుగుతుంది. విశ్వాసులకు బాధ కలిగించటం మహాపాపం. అందుకని దానికి దూరంగా ఉండటం మంచిది. వేసవికాలంలో నీడకు ఎంత ప్రాముఖ్యముంటుందో, చలికాలంలో ఎండకు కూడా అంత ప్రాముఖ్యం ఉంటుంది. కనుక కాలాన్ని బట్టి కూడా ఈ చోట్లను దుర్వినియోగపరచటం పాపానికి కారణభూతమవుతుంది.

١٧٧٣ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «اتَّقُوا اللَّاعِنَيْنِ»

1773. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) శాపానికి కారణమయ్యే రెండు విషయాలకు దూరంగా ఉండమని ప్రబోధించారు. అది విని సహచరులు, 'శాపానికి కారణమయ్యే ఆ రెండు విషయాలు

قَالُوا وَمَا اللاَّعِنَانِ ؟ قَالَ: «الَّذِي يَتَخَلَّى فِي طَرِيقِ النَّاسِ أَوْ فِي ظِلِّهِمْ» رواه مسلم.

ఏవి?' అని అడిగారు. అందుకాయన, 'ప్రజలు నడిచేదారిలో లేక వారు (కూర్చునే) నీడ చోట్లలో మలమూత్ర విసర్జన చేయటం' అని చెప్పారు.

(ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని తహారత్ ప్రకరణం)*